తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి


www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

బుధవారం
11 ఫిబ్రవరి 2026

పేజీలు : 08


Follow :




## పరకాలలో పోలింగ్‌కు
# సర్వం సిద్ధం

- హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్
- పరకాలలో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్

**హనుమకొండ ప్రతినిధి, ఫిబ్రవరి 10 (జనంసాక్షి) :** పురపాలక ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. జిల్లాలోని పరకాల పురపాలక సంఘంలోని 22 వార్డులకు బుధవారం పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం పరకాల లోని గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ కోసం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు.


వార్త మెయిన్ 7లో


## పచ్చని పల్లెల్లో
# గుడుంబా చిచ్చు!

- యధేచ్ఛగా గుడుంబా, బెల్లం సరఫరా
- గుడుంబా వ్యాపారం
- జోరుగా నడుస్తున్న పట్టింపు లేని ఎక్సైజ్ శాఖ
- నిర్వాహకులు పట్టుబడ్డ మామూ'ళ్ళు' లుగా తనిఖీ చేసి వదిలేయడమే..?





**మంగపేట, ఫిబ్రవరి10 (జనం సాక్షి) :** ములుగు జిల్లా మంగపేట మండలంలోని ఏజెన్సీ పచ్చని పల్లెల్లో (నాటుసారా) గుడుంబ భూతం చిచ్చు పెడుతూ నిండు జీవితాలను సర్వనాశనం చేస్తుందంటూ ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. మండలంలో గుడుంబ, బెల్లం దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా యదేచ్చగా సాగుతుంది అని ముఖ్యంగా మండలంలోని కమలాపురం, రాజుపేట పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు గుడుంబా తయారీకి ఉపయోగపడే బెల్లం, పట్టిక రాత్రి వేళల్లో రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు అని వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ బహిరంగంగా వ్యాపారం చేస్తున్న వీరికి ఎటువంటి భయము లేకుండా ద్విచక్ర వాహనాలతో పాటు ఇతర ట్రాలీ ఆటోలలో బెల్లం, పటిక, గుడుంబా విక్రయాలు చేస్తుండడంతో ఇటీవల కొందరు సోషల్ మీడియా ప్రచారం మాధ్యమాలలో కూడా వైరల్ చేశారు. ఈ దందా చాలాకాలంగా మండలానికి చెందిన కొందరు వ్యక్తులు అధికారుల అండదండలతో సాగిస్తున్నట్లు ప్రజల నుంచి గుసగుసలు జోరుగా వినిపిస్తున్నాయి. బెల్లం పట్టిక పక్క రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ నుండి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు సమాచారం. ఈ విషయం సంబంధిత ఎక్సైజ్ అధికారుల దృష్టికి వెళ్లిన కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు బహిరంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ బెల్లం రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ మిగతా 9లో..

# పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**లక్షెట్టిపేట (జనంసాక్షి) :** మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో కమిషనర్ అన్వేష్ తో కలిసి ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రాలను సందర్శించి సామాగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో ఈ నెల 11వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, 13వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టి, సామాగ్రిని, సిబ్బందిని సురక్షితంగా కేటాయించిన ప్రకారం పోలింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగే విధంగా సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరిగిందని, ఈసారి ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖతో పాటు అటవీ, ఆబ్కారీ శాఖ సిబ్బంది సమన్వయం చేసుకొని ఎన్నికల ప్రక్రియ మిగతా 9లో..



## మున్సిపాలిటీ ఎన్నికకు
# పోలీసు పకడ్బందీ ఏర్పాట్లు

- 1000 సిబ్బందితో పోలీసు బందోబస్తు
- పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్, 144 సెక్షన్
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నేడు జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు జిల్లా పోలీసు ఆద్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ ఆదిలాబాద్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలో 49 వార్డులలో ఎన్నికలు జరగనుండగా, అందులో 14 రూట్లుగా విభజించి, 62 పోలింగ్ లొకేషన్స్ మరియు 216 పోలింగ్ బూత్ లు ఉన్నాయి. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 1000 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.


వార్త మెయిన్ 7లో

# చిన్నారిని ఆశీర్వదించిన పెద్ది స్వప్న



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 10 ( జనం సాక్షి):** చిన్నారిని వరంగల్ జిల్లా పరిషత్ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి ఆశీర్వదించారు. మండలంలోని జల్లి గ్రామంలో మెరుగు ప్రవీణ్–మానస దంపతుల కూతురు రితిక మొదటి పుట్టినరోజు వేడుకల్లో ఆమె పాల్గొని తన ఆశీర్వాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న, ఎన్నికల మండల కన్వీనర్ జక్క అశోక్, గ్రామ సర్పంచ్ యాట సుధాకర్, ఉప సర్పంచ్ మెరుగు బాబు, నూనె భాస్కర్, గౌడ సంఘం గ్రామ ఉపాధ్యక్షులు మెరుగు సంపత్, గంధం భాస్కర్, ఎలుకంటి కృష్ణ, మెరుగు రాజు, కొర్ర మోహన్, అంబాల ప్రవీణ్, కొర్ర మోహన్, నరేష్, చీకటి నందు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర బంగారానికి దొంగలు

## ఒకే రోజు ఇద్దరు రైతుల మిర్చి మాయం

## పంట చేతికచ్చే సమయంలో రైతుల అయోమయం



**రేగొండ,ఫిబ్రవరి 10(జనం సాక్షి):** మిరప రైతులకు ఈ ఏడాది గిట్టుబాటు ధర కలిసిరా వడంతో రైతుల కళ్ళల్లో కొంత ఆశలు చిగురించాయి.కానీ ఆ ఆనందం నిలవకుండా రైతుల గుండెల్లో మిరప దొంగలు గుదిబండగా మారారు. ఆరుగా లం పండించిన పంట చేతికందే సమయానికి దొంగలు కాపు కాచి మిరపను మాయం చేస్తున్నారు.మండలంలోని గూడేపల్లి ,భాగీ ర్తిపేట గ్రామాల్లో ఇద్దరు రైతుల ఎర్ర బంగారాన్ని మంగళవారం తెల్లవారు జామున దొంగలు ఎత్తుకెళ్లారు.గూడేపల్లి గ్రామానికి చెందిన కొలుగూరి నర్సింగరావు తన కళ్ళంలో కుప్ప పోసిన 341 రకం సుమారు 4 క్వింటాళ్ల ఎండు మిర్చిని దొంగలు బస్తాల్లో నింపుకొని పరారయ్యారు. అదే రోజు భాగిర్తిపేట గ్రామానికి చెందిన పెరబోయిన సురేష్ సోమవారం రాత్రి 8 బస్తాల 341 రకం బస్తాల్లో తొక్కి మార్కెట్ కు తరలించేందుకు సిద్ధంగా ఉంచారు. మంగళవారం తెల్లవారి వెళ్ళి చూడగా 8 బస్తాలకు గాను 5 బస్తాలు ఉండటంతో 3 బస్తాలు దొంగల పాలైనట్లు అక్కడి ఆనవాళ్లు చూసి గుర్తించారు. ఇద్దరు రైతులు వేరు వేరు గా స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.త్వరితగతిన విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేస్తామని ఎస్సై కె.రాజేష్ తెలిపారు.

## జోరుగా కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు

# గ్రామాల్లో కూలీల బిజీబిజీ



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 10 ( జనం సాక్షి):** గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. మండలంలోని పలుగ్రామాలలో ఫీడర్ ఛానల్, ఫిష్ పాండ్, చెరువు పూడికతీత పనులను చేపడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామాలలోని కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకుంటూ బిజీ బిజీగా కనిపిస్తున్నారు. అదేవిధంగా కొన్ని గ్రామాలలోని గ్రామపంచాయతీ నర్సరీలలో కూలీలు బ్యాగ్ ఫిల్లింగ్, మొక్కలు నాటే పనులను చేపడుతున్నారు. అంతేకాకుండా మిగతా గ్రామాలలో కూడా ఉపాధి హామీ పనులకు రావాలని గ్రామాల సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు కూలీలను కోరుతున్నారు. అంతేకాకుండా ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది గ్రామాలలో స్వయంగా తిరుగుతూ గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కూలీలకు సూచిస్తున్నారు. వేసవి దినం కావడంతో ఏ గ్రామాలలో చూసిన కూలీలు ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమై కనిపిస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

## 450 మంది పోలీసులతో బందోబస్తు

## మున్సిపాలిటీలో 144 సెక్షన్ అమలు

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి)** :భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించే ందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు.ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ ఎన్నికల విధుల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో పోలీసు అధికారులు, సిబ్బందితో బ్రీఫింగ్ నిర్వహించారు. ఎన్నికల ప్రాముఖ్యత, విధుల నిర్వహణలో పాటించాల్సిన నియమాలు, సిబ్బంది చేయవలసిన, చేయకూడని అంశాలపై అడిషనల్ ఎస్పీ సమగ్రంగా వివరించారు.భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం 86 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగింది. ఇందులో 26 లొకేషన్స్ ఉన్నాయి. ఎన్నికల భద్రత కోసం 450 మంది పోలీసు సిబ్బందిని నియమించడం జరిగింది. పోలింగ్ సామాగ్రిని పటిష్ట ఎస్కార్ట్‌తో తరలించేందుకు 8 రూట్లలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి రెండు రూట్లకు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో పాటు స్ట్రైకింగ్ ఫోర్స్, ప్రతి నాలుగు రూట్లకు డీఎస్పీ స్థాయి అధికారి తో పాటు స్ట్రైకింగ్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. అదనంగా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, సీఐల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, ఎస్ఐల ఆధ్వర్యంలో పెట్రోలింగ్ టీమ్స్, రూట్ మొబైల్స్, బ్లూ కోర్ట్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో ఒక అడిషనల్ ఎస్పీ, ముగ్గురు డిఎస్పీలు, పది మంది సీఐలు, 30 మంది ఎస్సైలు, మిగతా పోలీస్ సిబ్బంది ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా పోలీసుల విధి విధానాలపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చినట్లు తెలిపారు. పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా, ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సెల్ ఫోన్లు, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐలు, ఆర్ఐ, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండండి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలనిజిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారంస్థానిక టీటీడీసి కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్‌సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం పరిశీలించారు. ఎన్నికల విధులకు హాజరైన ప్రిసైడింగ్ అధికారులు (ఖూలు), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ంఖూలు)కు పలు సూచనలు చేస్తూ, సామగ్రి పంపిణీ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, పేపర్ సీల్స్, స్టేషనరీ కిట్‌లను స్వీకరించే సమయంలోనే సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, లోపాలు గమనించినట్లయితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది కేటాయించిన వాహనాల్లో సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం డైరీలు, రిజిస్టర్లు, సీల్ చేసిన బ్యాలెట్ బాక్సులను నిబంధనల ప్రకారం స్వీకరించేందుకు రిసెప్షన్ కౌంటర్లను పకడ్బందీగా సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల అమలులో ఎలాంటి అజాగ్రత్త వహించినా లేదా విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బంది తమ బాధ్యతలను నిష్పక్షపాతంగా, నిబంధనలకు లోబడి నిర్వర్తించాలని సూచించారు. ప్రతి దశలో చెక్‌లిస్టులను అనుసరిస్తూ సామగ్రి స్వీకరణ, పోలింగ్ నిర్వహణ, రిసెప్షన్ ప్రక్రియలను క్రమబద్ధంగా పూర్తి చేయాలని ఆదేశించారు. శాంతియుత, స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు హనుమంతు నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజేశ్వర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, మున్సిపల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్లాట్ బుకింగ్‌తో యూరియా తీరిన రైతు కష్టం

**చింతలమానేపల్లి ఫిబ్రవరి 10( జనం సాక్షి )** మండల కేంద్రంలోని బాలాజీ అనుకోడా రైతు వేదికలో మంగళవారం రోజున యూరియా బుకింగ్ స్లాట్ పై రైతులకు మరియు ఫర్టిలైజర్ షాప్ డీలర్లకు అవగాహన కల్పించిన మండల వ్యవసాయ అధికారిని కార్తీష మాట్లాడుతూ గత సంవత్సరం లాగా రైతులు లైన్లో నిలవాల్సిన అవసరం తప్పిందని అన్నారు ప్రభుత్వం తీసుకువచ్చిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని స్లాట్ బుకింగ్ చేసుకొని బుకింగ్ నెంబర్ తో ఫర్టిలైజర్ షాప్ లో కానీ మరియు డి సి ఎం ఎస్ లో కానీ సొసైటీలో .కానీయూరియా. నుపొందవచ్చు. అనితెలిపారు .ప్రభుత్వం రైతుల కోసం. కల్పించిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఏ ఈ ఓ లు ఫర్టిలైజర్ డీలర్లు రైతులు పాల్గొన్నారు



# ఎంఆర్పిఎస్ మానుకోట జిల్లా అధ్యక్షులుగా బోడ ఎల్లయ్య మాదిగ




## రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్నమాదిగ

## వర్కింగ్ ప్రసిడెంట్ కేదాసి మోహన్ మాదిగ

**గూడూరు,ఫిబ్రవరి10(జనంసాక్షి):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంఘం బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న గూడూరు మండల కేంద్రానికి చెందిన బోడ ఎల్లయ్య ను ఎంఆర్పిఎస్ మానుకోట జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూన్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న,రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేదాసి మోహన్ తెలిపారు. ఈనెల 8న వరంగల్ లో ఎంఆర్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం బోడ ఎల్లయ్య కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సంఘం బలోపేతం కోసం, ప్రతి కార్యక్రమానికి ముందుండి నడిపిస్తున్న గూడూరు మండల కేంద్రానికి చెందిన బోడ ఎల్లయ్యకు జిల్లా అధ్యక్ష పదవిని ఇస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఎంఆర్పి ఎస్ సంఘంలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు. ఈసందర్భంగా బోడ ఎల్లయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం నాకు ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న కు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. నాకు పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర కార్యదర్శి ఉద్యమ నేత కొంౘ్ర ఎల్లయ్యకు,వరంగల్ హనుమకొండ,ములుగు,జనగామ, జిల్లా అధ్యక్షులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంఘాన్ని బలోపేతం చేస్తానని,ప్రతి కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తానని, సంఘం అభివృద్ధి కోసం గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగస్వామ్యాలు కావాలని అన్నారు. ఈకార్యక్రమంలో పోలిమేరీ బాలస్వామి,సీనియర్ నాయకులు బోడ సూరయ్య, చప్పట్ల రాము,బోడ రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# 12న జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## కందిక చెన్నకేశవులు

## ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు,



**నెక్కొండ, ఫిబ్రవరి 10 (జనం సాక్షి ):** నెక్కొండ మండల కేంద్రంలోని ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా నిర్వహించి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు అన్నారు, సమ్మెలో భాగంగా ఈరోజు హమాలి కార్మికుల ఆధ్వర్యంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ కృష్ణ మిానన్ కి సమ్మె నోటీస్ అందించడం జరిగింది. అనంతరం కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ శ్రమ దోపిడికి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సమ్మె ద్వారా తగిన బుద్ధి చెప్పాలని భారతదేశ స్వతంత్రానికి ముందు నుండి నేటి వరకు కొట్లాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు కోడులుగా విభజించి కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించి కార్మిక లోకసత్తాను చాటాలని అంతేకాకుండా శ్రమ దోపిడీ చేస్తున్నటువంటి దోపిడి వ్యవస్థకు చరమగీతం పాడాయాల్సిన, అవసరం ఎంతైనా ఉందని ఆయన కార్మికలోకానికి పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మె కార్మికులకు కార్పొరేట్ శక్తులకు మధ్య జరిగే ఒక మహోన్నతమైన యుద్ధమని ఈ యుద్ధ పోరాటంలో ప్రతి ఒక్క కార్మిక సైనికుడు పాల్గొని కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వాన్ని కూలదోయాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ అమాలి కార్మికులు తోట వెంకన్న, మనుబోతుల యాకాంబరం, తోట రవి, కూస వెంకన్న, తోట మహేందర్, కొమ్ముల,, చిన్నారి, ఉసిల్ల నర్సయ్య, దాసరి సురేందర్, భద్రయ్య, తోట దుర్గయ్య, చీరబోయిన సంతోష్, మనుబోతుల శ్రీను, కోరే రవి, సదిరం స్వామి, అందే స్వామి, నరేష్, ఎదర బోయిన అశోక్, తదితరులు ఈ సమ్మె నోటిస్ ఇవ్వడంలో పాల్గొన్నారు.

# స్కూలు యజమాన్యం నిర్లక్ష్యంతో బస్సు అగ్ని ప్రమాదం



## బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్

**చిట్యాల,ఫిబ్రవరి 10( జనం సాక్షి)** :మండలంలోని చల్లగరిగేకి చెందిన రైసింగ్ సన్ స్కూల్ బస్సు ఫిట్నెస్ లేని కారణంగా గత 4 రోజుల క్రితం జూకల్ శివారులో బస్సులో మంటలు లేచి దగ్ధమైందని, ప్రమాదం నుండి విద్యార్థులు తృటిలో తప్పించుకున్నారని,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, అన్నారు. మంగళవారం బస్సు దగ్ధమైన స్థలాన్ని బిజెపి మండల పార్టీ బృందం పరిశీలించారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, ఆర్టీఏ అధికారులు, మామూళ్ల మత్తులో ఉండడం, గత నాలుగు రోజుల క్రితం చల్లగరిగ రైజింగ్ సన్, ప్రైవేట్ స్కూల్ నుండి పిల్లలను ఇంటికి తీసుకొచ్చే క్రమంలో జూకల్ గ్రామ శివారులో ఒకసారిగా మంటలు చెల్లరేగడంతో అందులో ఉన్న స్కూలు విద్యార్థులు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు, బస్ డ్రైవర్ కిందికి దింపడంతో తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారన్నరు. ఈ ఘటనలో ఇప్పటివరకు అధికారులు, స్కూల్ యజమాన్యంపై విచారణ జరపకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు, డిఈఓ, ఆర్టీవో అధికారులు ప్రైవేట్ స్కూలు తనిఖీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. స్కూలు బస్సు లో విద్యార్థులకు ఎటువంటి ప్రాణాపాయం లేదని కానీ ఒకవేళ ఏదైనా సంభవిస్తే వారి తల్లిదండ్రులకు తీరని శోకంగా మారేదని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత, అధికారులు స్పందించి స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బుర్ర వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గజనాల రవీందర్, గుండా మణికుమార్, సాదా సదానందం, రకం శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లుల పై డిఆర్డిఓకి వినతి

## 24 నెలల పెండింగ్ బిల్లులు త్వరగా విడుదల చేయాలని వినతి



**ములుగు బ్యూరో,ఫిబ్రవరి10(జనం సాక్షి):** ములుగు మండల కేంద్రంలోని డిఆర్డిఓ కి జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల కార్యచరణ సమితి ద్వారా గత 24 నెలలుగా ఆఫీస్ మెయింటెనెన్స్ అయిన కరెంట్ బిల్లు ఇంటర్నెట్ బిల్లు ప్రింటర్స్ పేపర్ మరియు స్టేషనరీ బిల్లులు ఇవ్వకుండా మండల కార్యాలయంలో పనిచేసే ఉపాధి హామీ ఉద్యోగులు అప్పులు చేసి కార్యాలయ నిర్మాణ ఖర్చులు భరించాల్సి వస్తుందని గత 24 నెలలుగా పెండింగ్లో ఉన్న బిల్లులు త్వరగా చెల్లించని విధంగా రాష్ట్రవ్యాప్తంగా స్టేట్ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయం మేరకు అన్ని మండలాలలో ఈనెల 16వ తేదీ నుంచి ఉపాధి హామీ కార్యాలయాలు మూసివేస్తామని డిఆర్డిఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఉపాధి హామీ ఉద్యోగుల జాక్ చైర్మన్ నారగోని సునీత మరియు ఏపీవోల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతరాజు కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్ ఈసీల సంఘం నుంచి మనోహర్, ప్లాంటేషన్ మేనేజర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేశీదారు అమ్ముతున్న ఒక వ్యక్తి పై కేసు నమోదు



**నేరడిగొండ ఫిబ్రవరి10జనంసాక్షి):** మండలంలోని రాజుల తండా గ్రామంలో మంగళ వారం రోజున ఆబ్కారీ శాఖ అధికారులు సోదాలు నిర్వహించాగా సాబ్లే విజ్ఞాన్ సింగ్ అనే వ్యక్తి మహారాష్ట్ర కి చెందిన దేశీదారు బాటిల్స్ అమ్ముతూ పట్టుబడ్డారు. మొత్తం 115 (90 మి.లీ ) బాటిల్స్ లభించినాయి. ఇట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎండి జుల్ఫీకర్ అహ్మద్ తెలిపినారు. ఈ దాడులలో ట్రైనీ సబ్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ ఆబ్కారీ సిబ్బంది కార్తీక్ మొహమ్మద్ అరుణ మంజుల పాల్గొన్నారు. ఎవరైనా గంజాయి బెల్లం పటిక దేశీదారు గుడుంబా కలిగి ఉన్న,అమ్మిన రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు



**కడెం: ఫిబ్రవరి 10(జనం సాక్షి)** కడం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ లోని టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జె సి గర్ల్స్ కి చెందిన తొమ్మిది మంది విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ శకుంతల తెలిపారఈనెల 7 8 9 తేదీలలో జిల్లా స్థాయి పోటీలు నిర్మల్ లో జరగా పాఠశాలకు చెందిన హరిప్రియ కబడ్డీ ,మేఘన వాలీబాల్ టీమ్లకు కెప్టెన్గా ఎన్నికై ఉత్తమ ప్రతిభ కనబరిచి సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని, అలాగే సాఫ్ట్ బాల్ బేస్ బాల్ ల లో లావణ్య ,నిర్మల్ జిల్లా తరఫున పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారని ప్రిన్సిపల్ శకుంతల సోమవా రం రోజున ఓ ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శకుంతల,పి. ఈ.టి సునీత ,రాధ మరియు వైస్ ప్రిన్సిపల్ అమీనా, కళ్యాణి ఉపాధ్యాయ బృందం విద్యార్థిలను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పై విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ క్రీడల్లో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో చదువుతోపాటు క్రీడలను సమానంగా ప్రోత్సహిస్తూ మరిన్ని శిక్షణ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి ,ఫిబ్రవరి 10, (జనంసాక్షి)** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ రోజున అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోసం నోటిఫై చేయబడిన ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, దుకాణాలు, కర్మాగారాలకు పోలింగ్ రోజున ఆయా సంస్థలలో పని చేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా వేతనంతో కూడిన సెలవు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు, కౌంటింగ్ రోజున వినియోగించే ప్రభుత్వ భవనాల విద్యా సంస్థలకు పోలింగ్ నిర్వహణ కోసం స్థానిక సెలవులు ఉపయోగించబడతాయని తెలిపారు.

## అమెరికాతో చేసుకున్నా ఒప్పందాలు రద్దు చేయాలి



**గంగారం ఫిబ్రవరి 10 (జనంసాక్షి):** అమెరికా దేశంతో భారత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయాలని సిపిఐ (ఎంల్) మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి పూనెం ప్రభాకర్అన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గంగారం మండల కేంద్రంలో నేడు మోడీ దిష్టిబొమ్మను దగ్ధం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ భారత పార్లమెంటులో చర్చించకుండా కోట్లాదిమంది రైతుల మరణ శాసనంల మారబోవు ఒప్పందాలను మోడీ ప్రభుత్వం చేసిందని అన్నారు. చిన్న సన్నకారు రైతులు మొక్కజొన్న పత్తి సోయాబీర్ లాంటి పంటలు పండిస్తూ మద్దతు ధర లేక అప్పుల పాల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. అమెరికా దేశంలోని వ్యవసాయ ఉత్పత్తులు ఈ దేశానికి దిగుమతి చేస్తే భారత రైతాంగం మరింత సంక్షోభంలోకి కూర్కపోతుందని అన్నారు. 2047 వరకు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తాను అంటున్న మోడీ ప్రభుత్వం విదేశీ పంటల దిగుమతితో భారత రైతాంగం ఆదాయం ఎట్లా రెట్టింపు అవుతుందని ఆయన ప్రశ్నించారు. రైతాంగ ఆత్మహత్యలు వలసలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ ను సంతోష పెట్టడం కోసం భారత రైతంగానికి ఒక్క కలం పోటు తో ఉరితాడు వేయటం అత్యంత ప్రమాదకరమని ఆయన అన్నారు. అక్రమ ఒప్పందాలను రద్దు చేయాలని ఐక్య ఉద్యమాలను తీవ్రతరం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ఈక భిక్షమ మండల నాయకులు కుర్సం రంగయ్య, జిల్లా నాయకులు పూనెం రవి తో పాటు కాంతారావు, బుచ్చిరాములు వెంకన్న సమ్మయ్య అశోక్ నవీన్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

### నివాళులర్పించిన పత్తి నాయక్ తండ గ్రామ సర్పంచ్ జాటోత్ పట్ని



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** మృతుడి కుటుంబాన్ని పత్తి నాయక్ తండా గ్రామ సర్పంచ్ జాటోత్ పట్ని పరామర్శించారు. మంగళవారం పత్తి నాయక్ తండ గ్రామానికి చెందిన ఇస్లావత్ బిక్కు (63) అనారోగ్యంతో మృతి చెందాడు. అతని మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె వెంట గ్రామ ఉపసర్పంచ్ బానోతు సక్కు, మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి నాయక్, కాంగ్రెస్ నాయకులు జాటోత్ మహేందర్, దారావత్ రాములు, గ్రామ అధ్యక్షులు బానోతు రవి, తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



**నల్లబెల్లి, ఫిబ్రవరి 10 (జనంసాక్షి):** 108 సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని 108 వాహన సంబంధిత జిల్లా మేనేజర్ గుర్రపు భరత్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న 108 వాహనాన్ని అతను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహన రిజిస్టర్, వైద్య పరికరాలు, మందులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అతను మాట్లాడుతూ ప్రమాదంలో, అనారోగ్యంతో ఉన్న వ్యక్తుల ఫోన్ కాల్స్ ను వెంటనే రిజిస్టర్ చేసుకుని ఘటన స్థలానికి సకాలంలో చేరుకోవాలన్నారు. బాధితులకు ప్రథమ చికిత్స అందిస్తూ సమీపంలో ఉన్న ఏరియా ఆసుపత్రికి తరలించాలని సిబ్బందికి సూచించారు. 102 సేవలను మండల ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి ప్రవళిక, పైలెట్ కిరణ్, ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఆర్.బి.ఐ ఏజీఎం రాములు



**మహదేవపూర్ ఫిబ్రవరి (జనంసాక్షి):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహదేవపూర్ లో ఈడీ సెల్ కన్వీనర్ డాక్టర్ ఈ మాధవి వంగపల్లి పరశు రాములు ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎజిఎం రాములు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణలో డిజిటల్ లావాదేవీలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలంగాణ దేశంలో డిజిటల్ లావాదేవీలు ఉపయోగించడంలో ప్రథమ స్థానంలో నిలిచిందని అందువల్ల సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తారని సైబర్ నేరగాళ్లు ఫోన్ ద్వారా మిమ్మల్ని సంప్రదించి మీ యొక్క వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ ను సంబంధించిన ఓటిపి అని తదితర వివరాలు అడిగినప్పుడు చెప్పకూడదని ఏపీకే ఫైల్స్ ఎవరు ఓపెన్ చేయకూడదని ఒకవేళ సైబర్ నేరగాళ్లకు చిక్కిన యెడల 1930 ఫోన్ చేసి సంబంధిత బ్యాంకులో సమాచారం ఇవ్వాలని సైబర్ క్రైమ్ బ్రాంచ్ ని సంప్రదించాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని అలాగే ప్రతి ఒక్కరు తప్పకుండా కేవైసీ ని బ్యాంకుతో అనుసంధానం చేసుకోవాలన్నారు. అనంతరం మాట్లాడుతూ గతంలో మాదిరిగానే కళాశాల ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు అక్షరజితపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాజు యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ వినీత్ లీడ్ బ్యాంకు కౌన్సిలర్లు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ మొబైల్ బుకింగ్ విధానంపై అవగాహనా

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 10, (జనంసాక్షి):** యూరియా పంపిణీకి కొత్త మొబైల్ బుకింగ్ విధానంపై మంగళవారం నెన్నెల మండల వ్యవసాయ అధికారి పుప్పాల సృజన రైతులకు అవగాహనా కల్పించారు. యూరియా పంపిణీని మరింత పారదర్శకంగా, సక్రమంగా నిర్వహించేందుకు ప్రభుత్వం “ఫెర్టిలైజర్ బుకింగ్ మొబైల్ యాప్” ద్వారా యూరియా పంపిణీ విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చిందన్నారు ఈ విధానం ఆదివారం నుంచి అమలులోకి వచ్చిందని, ఇకపై యూరియా కొనుగోలు పూర్తిగా మొబైల్ యాప్ ద్వారానే జరగనుందన్నారు. ప్రత్యక్షంగా (నేరుగా) యూరియా పంపిణీ ఉండదని, రైతులు తమ మొబైల్ నంబర్ ద్వారా యాప్‌లో నమోదు చేసుకుని సులభంగా యూరియా బుకింగ్ చేసుకోవచ్చన్నారు. జిల్లాలోని ఎరువుల విక్రయ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న యూరియా నిల్వలను యాప్‌లో పరిశీలించే సౌకర్యం కల్పించబడిందన్నారు. పట్టా భూ యజమానులు, అటవీ హక్కుల పట్టా దారులు, నాన్ - పట్టా రైతులు, కౌలుదారులు మాత్రమే యూరియా బుకింగ్‌కు అర్హులన్నారు. బుకింగ్ సమయంలో రైతుల గుర్తింపును నిర్ధారించేందుకు పట్టా పాస్ పుస్తకంతో అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు ఒకసారి మాత్రమే ఉపయోగించే సంకేత సంఖ్య (ఓటీపీ) పంపించబడుతుందన్నారు. రైతు భూమిలో నమోదు చేసిన సాగు విస్తీర్ణం ఆధారంగా యూరియా సంచుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడుతుందన్నారు. బుకింగ్ విజయవంతమైన వెంటనే రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య (బుకింగ్ ఐడి) జారీ చేయబడుతుందని, యూరియా పంపిణీ సక్రమంగా జరిగేందుకు బుకింగ్లు విడతల వారీగా అమలు చేయబడతాయన్నారు. రైతులు జిల్లాలోని ఏదైనా ఎరువుల విక్రయ కేంద్రం, సహకార సంఘం ద్వారా బుక్ చేసుకున్న



యూరియాను కొనుగోలు చేసుకునే వెసులుబాటు ఉంటుందని వివరించారు. అవసరమైతే మొత్తం బుకింగ్ పరిమాణాన్ని వేర్వేరు విక్రయ కేంద్రాల నుంచి కూడా పొందవచ్చన్నారు. సాగు వివరాల ట్యాబ్‌లో ఒకసారి భూమి విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత మార్పు చేసే అవకాశం ఉండదన్నారు. యూరియా బుకింగ్ 24 గంటల పాటు మాత్రమే చెల్లుబాటు అవుతుందని, నిర్ణీత సమయంలో యూరియాను కొనుగో లు చేయకపోతే, బుకింగ్ స్వయంచాలకంగా రద్దు అయి, నిల్వ తిరిగి వ్యవస్థ లోకి చేరుతుందన్నారు. యూరియా కొనుగోలు పూర్తిగా మొబైల్ యాప్ ద్వారా నే జరగనున్నందున, రైతులందరూ ఈ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని కోరారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు యూరియా బుకింగ్ విధానంపై అవగాహన కల్పించి, అవసరమైన సహాయాన్ని అందిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఈఓ రాంచందర్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా భూక్యా ఉమా మురళి నాయక్ జన్మదిన వేడుకలు



**గూడూరు, ఫిబ్రవరి 10 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమా మురళీ నాయక్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న, సర్పంచ్ వాంకు డోత్ సునీత కొమ్మాలు నాయక్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో మరెన్నో పెద్ద పదవులను పొందాలని, అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని వేడుకొన్నారు. ఈకార్యక్రమంలో బీరం శ్రీపాల్ రెడ్డి,రాసమల్ల యకయ్య,ఎండి రసూల్,శివరత్రి సంపత్,జిల్లా నాయకులు మాధసు రమేష్,మండల నాయకులు. సూర శ్రీను,సూర గంగయ్య, డా”ఓర్సు రాజేందర్,పొన్నం వెంకన్న,ఊట్ల రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## లీజుకు ఇవ్వం ఇండ్లు సేకరించి పరిహారం ఇవ్వండి

### జిల్లా కలెక్టర్, జెన్కో చెల్పూర్ సిఈలకు నిర్వాసితుల వినతి

**మల్హర్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి):** మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసీపీకి డేంజర్ జోన్లో ఉన్న ఇండ్లను లీజుకు ఇవ్వం సేకరించి ఇండ్లకు భూములకు పరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజి,పునరావాసం కల్పించాలని తాడిచెర్ల, కాపురం భూ నిర్వాసితులు,నిరుద్యోగుల సంఘం అధ్యక్షుడు ముడుతానపల్లి ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి చింతల కుమార్ యాదవ్,కోశాధికారి చొప్పరి రాజయ్య మంగళవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,టిఎస్ జెన్కో సిఈఓ కు విరివిరిగా వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ఇండ్లను లీజుకు ఇవ్వమని,సేకరించి పరిహారం, ప్యాకేజి,పునరావాసం ఇవ్వాలన్నారు.బొగ్గు తవ్వకాల్లో గుంట నుంచి ఎకరం వరకు భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని కోరారు.



# మహాశివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- మున్సిపల్ కమిషనర్‌తో కలిసి ఏర్పాట్ల క్షేత్రస్థాయి పరిశీలన
- రుద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**హనుమకొండ ప్రతినిధి (జనంసాక్షి) :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని హనుమకొండలోని వేయి స్తంభాల ఆలయంలో నిర్వహించనున్న వేడుకలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 14 నుంచి 18 వరకు జరిగే ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున, ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం నాడు జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, పోలీస్, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆలయ పరిసరాలను సందర్శించి, భక్తులకు అందించే సౌకర్యాలు, పారిశుధ్యం, ట్రాఫిక్ నిర్వహణ, తాగునీటి వసతి, విద్యుత్ సరఫరా తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్యూ లైన్ల ఏర్పాటు, పార్కింగ్ ప్రాంతాలు, భక్తుల రాకపోకల మార్గాలు వంటి విషయాలపై సంబంధిత అధికారుల కు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకుని వేదమంత్రాల సాక్షిగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు ఆశీర్వ చనాలు అందించి తీర్థప్రసాదాలు సమర్పించారు. తదనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, వేయి స్తంభాల దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సదుపాయం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి అత్యవసర సేవలను అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించినట్లు చెప్పారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయించామని, రవాణా, పోలీస్ శాఖల సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భక్తుల భద్రత కోసం పోలీస్ యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచుతుందని పేర్కొన్నారు. ఉత్సవాలను విజయవంతం చేయడంలో భక్తులందరూ అధికారులకు సహకరించి, ప్రశాంత వాతావరణంలో స్వామి వారిని దర్శించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్, సతీష్, ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ, ఆలయ ఈఓ అనిల్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 10, (జనంసాక్షి):** రేపటి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు అంబాలా మహేందర్ పిలుపునిచ్చారు. దేశంలో జరు గుతున్న ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ అడ్డుకోవడం లో జాతీయ కార్మిక సంఘాలు పూర్తిగా విఫలం అయ్యాయని ఆరోపించారు. కేంద్రంలోని మోడీ ప్రభు త్వం కార్మిక వర్గంపై చేస్తున్న దాడిని ఎదుర్కోవ డానికి బలమైన కార్మిక ఉద్యమం అవసరమని. చిన్న పెద్ద అనే ఈగోలకు పోకుండా మిలిటెంట్ కార్మిక వర్గ పోరాటాలను నిర్మించాల్సినటువంటి అవ సరం ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా బేషరతుగా కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల వేలం పాటలను రాష్ట్రంలో రద్దు చేయాలని, సింగరేణి ఎక్స్ప్లోరిషన్ చేసిన బొగ్గు నిక్షేపాలున్న అన్ని బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు.

## ఎడ్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడుగా లక్ష్మీరాజు



**మల్హర్,ఫిబ్రవరి10(జనంసాక్షి):** రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాలతో మండలంలోని ఎడ్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడుగా జనగామ లక్ష్మీరాజును ఏకగ్రీవంగా నియామకం చేసినట్లుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య తెలిపారు.తనపై నమ్మకంతో ఈ పదవి అప్పజెప్పిన మంత్రి శ్రీదర్ బాబు,,గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ పటిష్టత కోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతర వాలంటీర్లకు డెబ్బై టీషర్ట్స్ పంపిణీ



**గోవిందరావుపేట (జనంసాక్షి) :** మండలంలోని పస్రా గ్రామంలో బుధవారం నుండి జరిగే ముయ్యాలమ్మ జాతరకు గాను 70 టీషర్ట్స్. ముయ్యాలమ్మ యూత్ కి మువ్వ రామారావు మరియు మువ్వ భానుప్రకాష్ లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మువ్వ రామారావు మాట్లాడుతూ పోయిన సంవత్సరం జాతరకి కూడా ముయ్యాలమ్మ యూత్ కి టీషర్ట్స్ ఇవ్వడం జరిగింది ఈ సంవత్సరం ముయ్యాలమ్మ ఆశీస్సులతో నేను 3 వార్డ్ మెంబెర్ గా గెలవడం జరిగింది. 3 వార్డ్‌లొ ముయ్యాలమ్మ గుడి ఉండడం అదే విధముగా నాకు ఆ తల్లి కి సేవ చేసుకునే భాగ్యం దొరకడం అదృష్టం గా భావిస్తున్నాను. ఇక ముందు పస్రా గ్రామంలొ ఎలాంటి పనులు ఉన్నా నా వంతు సహకారం ఉంటుంది అని అన్నారు.

## విద్యార్థులకు గొప్ప అవకాశం




**దస్తూరాబాద్, ఫిబ్రవరి 10 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ పాఠశాలలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ నుండి చదువుకో తెలంగాణ మిషన్ క్రింద పదవ తరగతి విద్యార్థులకు రెండు కోట్ల 20 లక్షలు రూపాయలు ఇవ్వడం జరుగుతుందని డెవలప్మెంట్ అధికారి నీరటి గోపి అన్నారు. ఆయన మాట్లాడుతూ ఇందులో స్టేట్ మొదటి బహు మతిగా ఐదు లక్షల రూపాయలు,రెండవ బహుమతిగా మూడు లక్షల రూపాయలు ఉంటుందని, జిల్లా మొదటి బహుమతిగా రెండు లక్షల రూపాయలు, నియోజకవర్గంలో మొదటి బహుమతి గా లక్ష రూపాయలుగా ఉంటుందని ఆయన అన్నారు. మరియు మండలంలో మొదటి బహుమతి గా వచ్చిన వారికి పదివేల రూపాయలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వర్దెల్లి గోపాల్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, వార్డు సభ్యులు శివ, మధు, లింగన్న, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అశోక్, పాల్గొన్నారు.

## కేటీఆర్ పై తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు



**తొర్రూరు, ఫిబ్రవరి 9 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై సోమవారం తొర్రూరు పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ,ఎస్సీ,ఎస్టీ బీసీ, మహిళ, యూత్ కమిటీల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ లు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాజాగా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ సభలో సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. సీఎం స్థాయి వ్యక్తిపై జుగుప్సాకర వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని ఎస్సై ఉపేందర్ ను కోరారు. సీఎం పరువు దిగజారేలా మాట్లాడే స్థాయి కేటీఆర్‌కు లేదన్నారు. సంస్కారహీనంగా మాట్లాడిన కేటీఆర్ పై పలు శిక్షల కింద కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, సర్పంచ్‌లు మై పాషా,బంగారు రమేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్, యూత్ నాయకులు హరికృష్ణ,పట్టణ మహిళా నాయకులు ధరావత్ జమున సోమన్న, వెలుగు మహేశ్వరి, పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయంను సందర్శించిన ఎంసిహెచ్‌ఆర్డి శిక్షణ అధికారులు



**ములుగు/వెంకటాపూర్,ఫిబ్రవరి10(జనంసాక్షి):** వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను మంగళవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి హైదరాబాద్ సంంలో శిక్షణ పొందుతున్న 75 మంది అధికారులు భారత్ దర్శన్ స్టడీ టూర్‌లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆలయ చరిత్ర శిల్పకళా ప్రాముఖ్యత గురించి వారికి వివరించారు. వారి వెంట ఎంసిహెచ్‌ఆర్డి అధికారులు, టూరిస్ట్ పోలీస్‌లు శ్రీనివాస్, భద్రులు ఉన్నారు.

## కొడవటంచ నృసింహుని హుండీ ఆదాయం రూ.10,92,379



**రేగొండ,ఫిబ్రవరి 10(జనంసాక్షి):** మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం దేవాదాయ శాఖ పర్యవేక్షకులు నందం కవిత ఆధ్వర్యంలో మంగళవారం లెక్కించారు. భక్తులు సమర్పించిన హుండీల వివరాలు నోట్లు రూ. 9,82, 050/-,నాణెములు రూ. 1,10,329/- కాగా మొత్తం హుండీ ఆదాయం రూ. 10,92,379 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహక అధికారి ఎస్. మహేష్ తెలిపారు. లెక్కింపులో సర్పంచ్ సావటి మొగిలి,కార్యదర్శి అమూల్య,నిమ్మల రాజు భజన బృందం పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల పొడగింపు



**ఇచ్చోడ (జనంసాక్షి)** ఆదిలాబాద్ మంచిర్యాల నిర్మల్,ఆసిఫాబాద్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ SC ST BC, minority అభ్యర్థుల నుండి 5 నెలల ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ కొరకు ఆన్లైన్ దరఖాస్తులను tsstudy circle.co.in వెబ్సైటును ద్వారా ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా. కే. రమేష్ తెలియజేశారు. అభ్యర్థుల వినతి మేరకు ఫిబ్రవరి 22 తేదీ వరకు పొడిగించినట్లు ఆయన తెలియ జేశారు. ఈ శిక్షణ కాలములో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలా కోస ం శిక్ష ణ ఉంటుందని, ఈ శిక్షణ కాలములో 3000/- విలువైన పుస్తకాలు, 12 నో ట్ బుక్స్, నెల నెల కాస్మోటిక్స్ చార్జీలు ఇవ్వబడుతాయని అన్నారు. పూర్తి సమాచారం కొరకు 9494149416 సంప్రదించగలరు అని తెలియజేశారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డిసిపి భాస్కర్

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 10(జనంసాక్షి):** నేడు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పోలింగ్ కేంద్రాలను డిసిపి భాస్కర్ సందర్శించారు. పోలింగ్ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఓటర్లకు సహకరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్త్ ఏర్పాటు చేశామని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసు కోబడునని హెచ్చరించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఆయన వెంట ఎసిపి రవికుమార్, సిఐ రమేష్, ఎస్సై శ్రీధర్ లు ఉన్నారు.

## 92 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**భైంసా (జనంసాక్షి) :** బాసర మండల కేంద్రంలో రూ.92 లక్షల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని రూ.20 లక్షల నిధులతో డ్రెయిన్ నిర్మాణం, రెండు అంగన్వాడి కేంద్రాల ఏర్పాటు, అలాగే రూ.21 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధం గా గ్రామంలోని ఆలయ ఆవరణలో రూ.7 లక్షల నిధులతో త్రాగునీటి (డ్రింకింగ్ వాటర్) పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కిర్గుల్ (కే) గ్రామంలో పాఠశాల విద్యార్థుల భద్రత దృష్ట్యా రూ.10 లక్షల నిధులతో ప్రహరీ గోడ నిర్మాణానికి, మహిళల సంక్షేమం కోసం రూ.10 లక్షల నిధులతో మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 10 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశంలోని రాష్ట్రాల మధ్య సాంస్కృతిక ఐక్యతను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దేశభక్తి, ఐక్యతా భావాలను పెంపొందించేందుకు దోహదపడుతోంది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల కోసం ఉపన్యాస పోటీలు, వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అదేవిధంగా సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకుని సభికులను అలరించాయి.తెలంగాణ--హర్యానా రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలు, వేషాలంకరణలు భాషల ప్రత్యేకతలను ప్రతిబింబించే కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు డోరి రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ హర్యానా ప్రజల సంప్రదాయాలు, వేషభాషలు, ఆచారాలను ఒకరితో ఒకరు పంచుకోవడం ద్వారా జాతీయ ఐక్యత బలపడుతుందని తెలిపారు. భాషల తీయదనాన్ని సంస్కృతుల వైవిధ్యాన్ని తెలుసుకోవడం ఈ 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు మాదాసు విజయకుమార్,లలిత,భాగ్యలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్,నవీన్, లక్ష్మణ్, శ్రీనివాస్,సంపత్,కావేరి,ఏవో రామకిషన్ రాజు తదితరులు పాల్గొని విద్యార్థులకు అమూల్యమైన సందేశాలు అందించారు. విద్యార్థులను అభినందించి దేశ ఐక్యతకు తమ వంతు పాత్ర పోషించాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.



## పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**భైంసా ఫిబ్రవరి 10 (జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బైంసాలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ (డిస్ట్రిబ్యూషన్) రిసెప్షన్ కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు.. ఏర్పాట్లను స్వయంగా తనిఖీ చేసి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి అధికారి తన బాధ్యతను కచ్చితంగా నిర్వర్తించాలని అన్నారు. పోలింగ్ సామగ్రి స్వీకరణ సమయంలో బ్యాలెట్ బాక్సులు, పేపర్ సీల్స్, స్టేషనరీ కిట్‌లను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఏవైనా లోపాలు గమనించిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన వాహనాల్లోనే నిర్ణీత సమయానికి కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి దశలో చెక్‌లిస్టులను అనుసరిస్తూ క్రమబద్ధంగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జనరల్ అబ్జర్వర్ వీరారెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ రోజు నిర్వహణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఓటర్లు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సిబ్బంది సహకరించాలని కోరారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ మాట్లాడుతూ, పోలింగ్ ముగిసిన తర్వాత డైరీలు, సీల్ చేసిన బ్యాలెట్ బాక్సులను నిబంధనల ప్రకారం రిసెప్షన్ కౌంటర్లలో అప్పగించాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉన్నా యని చెప్పారు. సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకు ండా అవసరమైన సౌకర్యాలు కల్పించి నట్లు వివరించారు. అనంతరం రూట్ల వారీగా పోలింగ్ కేంద్రాలకు వాహనాలలో వెళ్తున్న అధికా రులకు, సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేసా రు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించుకుందాం

- కాకతీయుల కాలంనాటి సనాతన శివాలయం
- గూడూరు గ్రామంలో అపూర్వ శైవ క్షేత్రం,ఈ సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం
- ఆలయ చైర్మన్ డాక్టర్ ఏపూరు రవీందర్ రెడ్డి

**గూడూరు,ఫిబ్రవరి10(జనంసాక్షి):** కాకతీయుల చక్రవర్తి కాలంలో నిర్మితమైన సనాతన శివాలయం మన గూడూరు గ్రామంలో ఉండదని ఆలయ చైర్మన్ ఏపూరు రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జనం సాక్షితో ఆలయ చైర్మన్ ఏపూరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆలయంలో కాకతీయుల కాలానికి చెందిన లోహ శిలా శాసనం ఉన్నట్లు, కాలక్రమేన ఆలయ శిథిల వస్థకు చేరుకున్నప్పటికీ అప్పట్లో గణపతి దేవుని కాలంలో సరైన నిధులు, ఆర్థిక వనరులు లేనందున ఆలయ అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు. దానికి మా సహకారం,మిత్రులు,గ్రామస్తుల సహకా రంతో ఎంతో కొంత అభివృద్ధి జరిగిందని ,ప్రతి సంవత్సరం ఉత్సావం దేదీపా మాన్యంగా జరిగేదనీ,ఇది త్రికుటాలయం ఇందులో దాదాపు రెండు ఉంటాయి.అప్పుడు మట్టిలో నుండి బయటికి తీసేటప్పుడు రౌతులు ఎక్కడికక్కడ తొలగిపోయాయని, ఇక్కడి వడ్డెరలు వాటిని తీయడానికి సాధ్యం కాకపోతే మహాబలిపురం నుండి వడ్డెరాలను పిలిపించి శివాలయంపై కప్ వేయడం జరిగిందని తెలిపారు.ఈ శివాలయానికి ఒక ప్రత్యేకత ఉందని,ఎక్కడ ఏ శివాలయంలో ఆంధ్రప్రదేశ్ లో,ఇండియాలో ప్రతి శివాలయంలో నంది, శివలింగాలు మాత్రమే ఉంటాయని,ఎక్కడ లేని విధంగా మన గూడూరు గ్రామంలో నంది, శివలింగం విగ్రహంతో పాటు ఏకశిలా పార్వతీ పరమేశ్వరుల విగ్రహం,దానితో పాటు బద్ది పోచమ్మ ఉండటం అతి పెద్ద విశేషమని అన్నారు. అదేవిధంగా పెద్దపెద్ద షైవక్షేత్రాలలో వేయి స్తంభాల గుడి, శ్రీశైలంలో ఎక్కడ ఏకశిల స్వామి పార్వతి విగ్రహం లేదని అన్నారు.గూడూరు గ్రామంలో ఒకప్పుడు శివరాత్రికి, కార్తీక పౌర్ణమి లకే భక్తులు శివాలయానికి వచ్చి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకునేవారని,ఇప్పుడు దినదిన భక్తుల సంఖ్య పెరిగి, భక్తులు మొక్కులు చెల్లించుకు ంటూన్నారు,వారి కోరికలు తిరుతున్నాయని తెలిపారు. ప్రతి సోమవారం శివాలయానికి భక్తులు పెరిగి క్యూ లైన్ లో నిల్చుకొని దర్శనం చేసుకునేటట్టుగా శివాలయం అభివృద్ధి చెందిదని తెలిపారు. అభివృద్ధి కావడానికి మేము మాతో పాటు గ్రామస్తుల సహకరంతో మరింత అభివృద్ధి చేశామని,దాని చుట్టూ కంపౌండ్, కళ్యాణ మండపం,సొంత



ఆదాయంతో నిర్మించామని, 2017లో ఎండోమెంట్లో పడ్డదని, అందులో పనిచేసే అయ్యగార్లకు మా కుటుంబం నుండే జీతభత్యాలు చెల్లించమని, కాశ్మీర్ నుంచి శైవ బ్రాహ్మణున్ని ఎప్పుడు తీసుకొచ్చామో దైవభక్తి పెరిగి భక్తుల రద్దీ పెరిగిందని, భక్తులు భగవాన్ సేవా చెయ్యాలె,భక్తులు అధికంగా రావాలని భక్తులు మొక్కలు చెల్లించి కోరికలు తీర్చుకోవాలని, ఈ సంవత్సరం కూడా ఈనెల 13,14,15,జరిగే మహాశివరాత్రి వేడుకలకు వేలాదిగా భక్తులు తరలివచ్చి విజయవంతం చేయాలని అయన తెలిపారు.

## స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు




**హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 10 (జనంసాక్షి) :** పర్వతగిరి ప్రాంతంలో జరిగిన పాఠశాల బస్సు ప్రమాదం నేపథ్యంలో సీపీ ఆదేశాల మేరకు హన్మకొండ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ ఆధ్వర్యంలో మంగళవారం స్కూల్ బస్ డ్రైవర్ల కు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం సేవించి వాహనము నడిపితే కఠినం వ్యవహరిస్తామని ఇన్స్ స్పెక్టర్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ సేఫ్టీ భరోసా



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 10, (జనంసాక్షి):** ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ రేష్మ గారు విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ భరోసా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల పట్ల వారి ప్రస్తుత నిజ జీవితంలో సమాజంలో ఏ విధంగా నిలదొక్కుకోవాలి, సేఫ్టీ ప్రికాషన్స్ అనేటివి ఏ విధంగా పాటించాలి, కుటుంబీకులకు సమాజంలో ఇతరులకు తనదైన శైలిలో అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, సూపరిండెంట్ పి శ్రీనివాస్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్డుకు మరమ్మత్తులు

### చేయించిన సర్పంచ్ బుర్ర



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 10(జనంసాక్షి):** గుంతల రోడ్డుకు పాపయ్య పేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ మరమ్మత్తులు చేయించారు. మంగళవారం గ్రామంలోని ప్రధాన రహదారి విశ్వ ప్రగతి స్కూలు సమీపంలో గుంతల మయంగా మారడంతో ట్రాక్టర్ల సహాయంతో మొరం పోయించి గుంతలను పూడ్చి వేయించారు.

## నాణ్యమైన వైద్య సేవల్లో ల్యాబ్ సేవల పాత్ర కీలకం

### డీఎంహెచ్ఓ డా. బి. రవి రాథోడ్



**మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 10(జనంసాక్షి):** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ల్యాబ్ సేవల పాత్ర అత్యంత కీలకమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో నూతనంగా రిక్రూట్ అయిన ల్యాబ్ టెక్నీషియన్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ల్యాబ్ టెక్నీషియన్లు తమ విధులను పూర్తి బాధ్యతతో నిర్వహించాలని, పరీక్షల ఖచ్చితత్వం, సమయపాలనతో పాటు రోగులతో సానుకూలంగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని ల్యాబ్ పరీక్షలు నిర్వహించాలని, పరికరాల సంరక్షణ, రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. ప్రజారోగ్య కార్యక్రమాలు విజయవంతంగా అమలవ్వాలంటే ల్యాబ్ సిబ్బంది సహకారం అత్యంత అవసరమని తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్లు సారంగం, సుధీర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, లక్ష్మి నారాయణ, శ్రవణ్, విజయ్, ప్రత్యూష, జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కే.వి. రాజు, పురుషోత్తమ్, స్వామి, అనిల్, ఎన్‌హెచ్ఎమ్ డీపీఓ నీలోహన, సీనియర్ ల్యాబ్ సిబ్బంది, నూతనంగా నియమితులైన ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో డిజిటల్ మార్కెటింగ్

### అంశంపై సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం

**ఏటూరునాగారం, ఫిబ్రవరి 10(జనంసాక్షి):** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కామర్స్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో డిజిటల్ మార్కెటింగ్ అనే అంశంపై సర్టిఫికెట్ కోర్సును జి జయప్రకాశ్ (ఎల్డీఎం)ఱ ప్రవీణ్ కుమార్ ఎస్బీఐ మేనేజర్ ఏటూరునాగారం ప్రారంభించారు. ఈ కోర్స్ కాల వ్యవధి 30 రోజులు ఈ కోర్స్ ద్వారా విద్యార్థులు సోషల్ మీడియా మార్కెటింగ్, గూగుల్ యాడ్స్, కంటెంట్ మార్కెటింగ్ వంటి అంశాలలో నైపుణ్యాలు నేర్చుకునే అవకాశం ఉందని, ఈ కోర్స్ శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్స్ అందిస్తామని ఈ సర్టిఫికెట్ పొందిన వారికి భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక తెలియపారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్స్ పి జీవవేణి, ఎమ్ శ్రీధర్, పి రాజశేఖర్ , అధ్యాపక బృందం , విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## మహాశివరాత్రి పర్వదిన ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించిన

### రెవెన్యూ డివిజనల్ అధికారిని క్రిష్ణవేణి





**మహబూబాబాద్ బ్యూరో, (జనంసాక్షి):** మహబూబా బాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం లో ఈనెల 14 నుండి 01 మార్చి వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆర్డీవో కృష్ణవేణి అన్నారు. మంగళవారం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్య నారాయణ, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, సానిటేషన్, త్రాగునీరు, రవాణా సదుపాయం, విద్యుత్ అలంకరణ, వైద్య సదుపాయం, శాంతి భద్రతల రక్షణ, తదితర అంశాలపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి మహాశివరాత్రి కార్యక్రమాలు ముగిసే వరకు పూర్తిస్థా యిలో విధులు నిర్వహించాలని, శానిటేషన్ విభాగంలో (8) సెక్టార్లుగా విభజించి షిఫ్ట్ ల వారీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, మూడు వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి నిత్యం భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని, త్రాగునీరు, విద్యుత్ ఆటంకాలు లేకుండా నిరంతరం అందించాలని, ఎక్సైజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మత్స్యశాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రోడ్లు భవనాల శాఖ, ఎండోమెంట్, ఫైర్, తదితర విభాగాలు వారికి కేటాయించిన ప్రదేశాలలో విధులు నిర్వహించాలని సూచించారు, భక్తుల రద్దీకి అనుగుణంగా సంబంధిత విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారిని స్వరూప, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, తహసిల్దార్ విజయ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరబాబు, వైద్యాధికారిని విరాజిత, ఎక్సైజ్ ఎస్సై మౌనిక, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి, తదితర అన్ని విభాగాల సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## పోలింగ్ నిర్వహణ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి , ఫిబ్రవరి 10, (జనంసాక్షి):** మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టి పేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో కమిషనర్ అన్వేష్ తో కలిసి ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రాలను సందర్శించి సామాగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4



మున్సిపాలిటీలలో ఈ నెల 11వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, 13వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టి, సామాగ్రిని, సిబ్బందిని సురక్షితంగా కేటాయించిన ప్రకారం పోలింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగే విధంగా సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరిగిందని, ఈసారి ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖతో పాటు అటవీ, ఆబ్కారీ శాఖ సిబ్బంది సమన్వయం చేసుకొని ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ఏరులై పారుతున్న బెల్ట్ షాపులు

### కాంగ్రెస్ పాలనలో ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యమా..
### టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి



**భీమదేవరపల్లి (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు కేంద్రంగా భారీ స్థాయిలో మద్యం అక్రమ రవాణా,బెల్టు షాపుల నిర్వహణ జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా విస్తరిస్తూ ప్రజల జీవన విధానాన్ని దెబ్బతీస్తున్నాయని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి ఆరోపించారు. మంగళవారం ముల్కనూరు అంబేద్కర్ కూడలిలో ఆయన మాట్లాడుతూ మండలంలో లైసెన్సుతో మూడు వైన్ షాపులు మాత్రమే ఉన్నాయని తెలిపారు. వాటిలో రెండు బహిరంగంగా సిట్టింగ్ సౌకర్యంతో నడుస్తుండగా మూడో షాప్ ప్రజలకు తెలియకుండా అక్రమ బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తోందని ఆరోపించారు. ఎంఆర్పీ ధరకు విక్రయించినప్పటికీ లాభాలు వచ్చే వైన్ షాపులు, బెల్టు షాపులకు సరఫరా చేస్తే మరింతగా అక్రమ ఆదాయం పొందుతున్నాయని పేర్కొన్నారు.బెల్టు షాపుల్లో ఒక్కో క్వార్టర్‌పై రూ.20 నుంచి రూ.40 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని, ఈ డబ్బు చివరకు వైన్ షాప్ యజమానులు సంబంధిత అధికారులకే చేరుతున్నదన్న అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ అక్రమ వ్యవస్థ కారణంగా రోజువారీ కూలీలు పేద కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.మద్యం విక్రయాల వల్ల కుటుంబ కలహాలు నేరాలు, మహిళలపై వేధింపులు పెరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ,పోలీస్ యంత్రాంగం స్పందించడం లేదని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాత్రి 10.30 గంటల వరకు వైన్ షాపులు తెరిచి ఉండాల్సి ఉండగా,9 గంటలకే మూసివేస్తున్నారని దీనివల్ల గ్రామాల్లో బెల్టు షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నాయని అన్నారు. అక్రమ బెల్టు షాపులను తక్షణమే మూసివేయాలని అక్రమ సరఫరాలో పాల్గొంటున్న వైన్ షాపుల లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎక్సైజ్ అధికారులు పోలీసుల పాత్రపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాస్తారోకోలు ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.అక్రమ మద్యం మాఫియాను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు కొమ్ముల నాగేష్,అంబాల బక్కరాజు,గడిపే రమేష్,మోరే సదానందం,బాబు కొమ్ముల సంజీవ్, పాల్గొన్నారు.

## వామపక్ష పార్టీలు తలపెట్టే దేశవ్యాప్త,సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**గూడూరు,ఫిబ్రవరి10(జనంసాక్షి):** ఈనెల 12న,వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వామపక్ష కమ్యూనిస్టు పార్టీలైన సిపిఎం నాయకులు నక్క సైదులు,సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గజ్జి లింగన్న,ఎంసిపిఐ,పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ కార్మికుల చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ బిజెపి పార్టీ ఎల్ఐసి, విమానయానం, బొగ్గు,పోస్టల్,రైల్వే లాంటి పబ్లిక్ సెక్టార్స్ ను భగ్నం చేస్తూ టాటా బిర్లా లాంటి వారికి ప్రైవేటీకరణ చేస్తున్నదని,వామపక్ష పార్టీల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నక్క సైదులు, న్యూడెమోక్రసీ గజ్జి లింగన్న, ఎంసీపీ,ఎంసిపిఐ పార్టీ నాయకులు,న్యూ డెమోక్రసీ 2, మన్నెం మల్లేష్, వెంకన్న,ఉపేందర్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**




**ములుగు బ్యూరో, (జనంసాక్షి):-** బుధవారం జరిగే ములుగు మున్సిపాలిటీ ఒకటవ పోలింగ్ సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని,ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు విలువైన తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు .మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రి కళాశాల వద్ద ఏర్పాటు చేసిన బ్యాలెట్ పత్రాల పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు.ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే రూట్, మానిటరింగ్ అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.ఎన్నికల సామాగ్రితో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, అధికారులు సూచించిన చోటే బస చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువ ఉందని వివరించారు. ములుగు మున్సిపాలిటీ లో 20 వార్డులకుగాను 83 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా 13వేల 500 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం పర్యవేక్షించేందుకు వాహనా లను సిద్ధం చేశామని, పోలింగ్ ను ప్రశాంతంగా నిర్వహించడానికి ఓటర్లు, అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలు అంటే భయం వద్దు

**మండల విద్యాధికారి మైసాజి**



**బాసర, ఫిబ్రవరి 10 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా పదవ తరగతి విద్యార్థుల కు మంగళవారం ప్రేరణ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భ ంగా మండల విద్యాధికారి మైసజీ విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షల ంటే భయం వద్దు, స్థిరమైన ప్రణాళిక, ఆత్మవిశ్వాసంతో చదివితే అద్భు తమైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు. పదవ తరగతి జీవితంలో కీలక మలుపు కాబట్టి ప్రతి సబ్జెక్టు పై అవగాహన పెంచుకుంటూ ఉపా ధ్యాయుల సలహాలు తీసుకోవాలని అన్నారు. యోగా ధ్యానంతో ఒత్తిడిని జయించి, ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు, ప్రతి ఒక్క విద్యార్థి మంచి మార్కులతో పాస్ అయి మన అమ్మవారి క్షేత్రంలో ఉన్న త్రిబుల్ ఐటీ కళాశాలలో సీటు తెచ్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమ ంలో ప్రధానోపాధ్యాయులు నరసయ్య,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జనగం నరేందర్ రెడ్డి, నోడల్ అధికారి కిర్గుల్ బి ప్రధానోపాధ్యాయులు నర్సారెడ్డి.ఎస్టి యు అధ్యక్షుడు నరేందర్ రావు.సీనియర్ ఉపాధ్యాయులు గోవిందరాజులు. బలగం నరేష్, రవీందర్,సంతోష్ పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ ఓటుకు 5 వేలు

- **మంత్రి వాహనంలో కాంగ్రెస్ అభ్యర్థులకు15 లక్షల పంపిణీ**
- **ఓటమి భయంతో అధికార దుర్వినియోగానికి పాల్పతున్న కాంగ్రెస్**
- **అధికార పార్టీకి తొత్తులుగా పోలీసులు**
- **చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆరోపణ**



**మంచిర్యాల ప్రతినిధి (జనంసాక్షి):** మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఓటమి భయంతో మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటుకు 5 వేల చొప్పున పంపిణీ చేస్తున్నారని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, మంచిర్యాల బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఆరోపించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాల్క సుమ న్ మాట్లాడుతూ....రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తన వాహనంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులకు 15 లక్షల చొప్పున పంపిణీ చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతో ఓటుకు 5 వేల చొప్పున ఇవ్వడానికి మంత్రి వాహనంలోనే పెద్ద మొత్తంలో డబ్బులు పంపిణీ జరిగిందంటూ ఆయన ఆరోపించారు.మంత్రి పిఏ రమణ రావు చెన్నూరులో మద్యం, డబ్బులు పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. మంచిర్యాల జిల్లాలో అధికార పార్టీ అరాచకానికి పాల్పడుతుందని ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఓట్లను కొనుగోలు చేయడానికి సిద్ధమైందని అందులో భాగంగానే ఓటుకు నోటు అనే సాంస్కృతికి తెరలేపిందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల కాలంలో చేసిన పనులు చెప్పుకోలేక ఎలాగైనా మున్సిపాలిటీలో గెలవాలని డబ్బులు పంపిణీ చేస్తున్నా రని ఆరోపించారు .ప్రచార సమయం ముగిసి 24 గంటలు గడిచిన రేపు ఎన్నికలు అనగా ఖ్యాతనపల్లి మున్సిపాలిటీలో 16 వార్డులో మంత్రి వివేక్ ప్రచారం చేస్తున్నాడని కార్యకర్తలను ఓటర్లను కలిసి ప్రచారం కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. ఇంత జరిగిన మంచిర్యాల జిల్లాలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని పేర్కొన్నారు .కొంత మంది పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలు లాగా మారి బిఆర్ఎస్ అభ్యర్థులను సోదాల పేరుతో ప్రచారం చేసుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ.....మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో సైతం ఎమ్మెల్యే ప్రేమ సాగర రావు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను బెదిరింపులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ కు ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక బిఆర్ఎస్ అభ్యర్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. 53వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి ఇంట్లో సోదాల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని సమాచారం తెలియడంతో అక్కడికి వెళ్లి అధికారులను ప్రశ్నించడంతో వెళ్లిపోయారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కచ్చితంగా గెలవాలని ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో విచ్చవిడిగా మద్యం డబ్బులు పంపిణీ చేస్తూ ఓట్లు కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,టీజీబీకేఎస్ నాయకులు సురేందర్ రెడ్డి పల్లె భూమేష్, గోగుల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## మాత రమాబాయి అంబేద్కర్ మహిళలకు ఆదర్శప్రాయురాలు

**ముధోల్ సర్పంచ్ షబానా బేగం ఎజాజ్ ఉద్దీన్**



**ముధోల్, (జనంసాక్షి):** మహిళలకు రమాబాయి అంబేద్కర్ దర్శప్రాయురాలని ముధోల్ సర్పంచ్ షబానా బేగం ఎజాజ్ ఉద్దీన్ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ నాగ్సన్ నగర్లోని శిల్ శాంతి బుద్ధ విహార ఆవరణలో సోమవారం రాత్రి భీమ్ సేన యూత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయ్ అంబేద్కర్ 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని గౌతమ బుద్ధుడు-భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మాత రమాబాయి అంబేద్కర్ చిత్రప టానికి సర్పంచ్ షబానా ఎజాజ్ ఉద్దీన్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో వారి సతీమణి రమాబాయ్ కృషి మరువలేనిదని కొనియాడారు. రమాబాయ్ ప్రతి మహిళకు ఆదర్శమూర్తి అని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరు రమాబాయ్ చరిత్రను తెలుసుకోవా లన్నారు. ముఖ్యంగా ఎంతో కఠినమైన పరిస్థితుల్లో సైతం ధైర్యాన్ని విడవకుండా బాబా సాహెబ్ కు సహకరించిన తీరు మరువలేనిదన్నారు. దేశవ్యాప్తంగా మహనీయుల జయంతి ఉత్సవాలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. మొద టిసారిగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ జయంతిని జరుపుకోవడం అభినందనీయమన్నారు. మహనీయుల ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అదేవిధంగా రమాబాయ్ జయంతిని పురస్కరించుకుని నాక్షన్ నగర్ లో సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం తిలకించడానికి వచ్చిన ప్రేక్షకులకు గ్రామ పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రమాబాయి జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, సమత సైనిక్ దళ్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాగ్మారే నారాయణ, ఉత్సవ కమిటీ సభ్యులు సాయన్న మంత్రి, విశ్వంబర్, విట్టొలి సర్పంచ్ రుచిత దిగంబర్, ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్, ఈ ఓ అన్వర్ అలీ,మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, తాటేవర్ రమేష్ బౌద్ధ మహాసభ పదాధికా రులు, సమత సైనిక్ దళ్ పదాధికారులు, స్థానిక నాయకులు, బిడిసి సభ్యులు, ప్రజలు, పాల్గొన్నారు.

## పుష్కర ఘాట్లను ఫీల్డ్ విజిట్ చేసి పూర్తి నివేదిక సమర్పించాలి

**గోదావరి నది పుష్కరాలు 2027 ఏర్పాట్లపై సమీక్ష సమావేశం**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**ములుగు బ్యూరో (జనంసాక్షి):** పుష్కర ఘాట్లను ఫీల్డ్ విజిట్ చేసి పూర్తి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు. జూలై 2027లో నిర్వహించనున్న గోదావరి నది పుష్కరాల ఏర్పాట్లపై మంగళ వారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని గోదావరి నది పుష్కర ఘాట్లైన ముళ్ళకట్ట, రామన్నగూడెం, మంగపేట ,వెంకటాపురం ప్రాంతాల్లో ఉన్న ఘాట్ల వివరాలు, అక్కడ చేపట్టవలసిన పనులపై సమగ్ర సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గోదావరి నదీ తీర ప్రాంతంలో పుష్కరాల సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించేలా ముందస్తు ప్రణాళికలు రూపొం దించాలని సూచించారు.పుష్కర ఘాట్లను ఫీల్డ్ విజిట్ చేసి పూర్తి నివేదికతో తదుపరి సమావేశంలో చర్చించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశ ంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డీఓ,జిల్లా పంచాయతీ అధికారి,జిల్లా ఫైర్ అధికారి,నీటిపారుదల శాఖ,వైద్య, పర్యాటక శాఖ, ఆర్అండ బ్ల్యుఎస్,డీపీఆర్ఓ, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జంగా' కు కాంగ్రెస్ శ్రేణుల జన్మదిన శుభాకాంక్షలు



**పాలకుర్తి (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ బాడీ బిల్డర్ అసోసి యేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడు కత్తిల రామచందర్ యాదవ్. పాలకుర్తి పట్టణ వార్డు సభ్యుడు కత్తుల నరేష్ యాదవ్ జంగా రాఘవరెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యోగానికి రాజీనామా చేసి పీహెచ్‌డీ సాధన

- **పాలిటెక్నిక్ విద్యార్థి నుంచి డాక్టరేట్ వరకు వినయ్ ప్రస్థానం**
- **తల్లిదండ్రుల కష్టమే తన విజయానికి మూలం అంటున్న గడిపే వినయ్..**

**భీమదేవరపల్లి:ఫిబ్రవరి 10(జనం సాక్షి)** : గ్రామీణ నేపథ్యంలో సాధారణ కుటుంబంలో పుట్టిన యువకుడు పట్టుదల, లక్ష్యం తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే ఎంతటి శిఖరానికైనా చేరవచ్చని నిరూపించాడు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామానికి చెందిన గడిపే వినయ్. పాలిటెక్నిక్ విద్యార్థిగా ప్రారంభమైన ఆయన విద్యా ప్రయాణం నేడు పీహెచ్‌డీ పూర్తి చేయడం వరకు చేరడం గ్రామానికి గర్వకారణమైంది.

**పాలిటెక్నిక్ నుంచి డాక్టరేట్ వరకు...**

2009-11 మధ్య జగిత్యాల వ్యవసాయ పాలిటెక్నిక్‌లో చదివిన వినయ్, అక్కడి నుంచి ఉన్నత విద్యపై ఆసక్తి పెంచుకున్నారు. డీఎస్సీ అగ్రికల్చర్‌లో సీటు సాధించి బీఎస్సీ అగ్రికల్చర్ చదివిన తొలి పాలిటెక్నిక్ విద్యార్థిగా గుర్తింపు పొందారు.2011 నుంచి 2015 వరకు అశ్వారావుపేట్ వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేశారు. తర్వాత 2015-17 మధ్య జగిత్యాలలో అగ్రానమీ విభాగంలో పీజీ పూర్తి చేసి తన ప్రతిభను చాటుకున్నారు.2017లో ఏఈఓ (అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్)గా ఉద్యోగం సాధించి 2018 నవంబరు వరకు విధులు నిర్వర్తించారు. అయితే ఉన్నత లక్ష్యాల కోసం ప్రభుత్వ ఉద్యోగాన్నే వదిలి 2018లో పీహెచ్‌డీకి ప్రవేశం పొందారు.కఠిన శ్రమతో డాక్టరేట్ పూర్తి చేశారు.

**అసిస్టెంట్ ప్రొఫెసర్ కావాలన్నదే నా లక్ష్యం వినయ్..**

పాలిటెక్నిక్ చదివిన విద్యార్థిగా ప్రారంభమైన నా ప్రయాణం పీహెచ్‌డీ వరకు చేరడం తల్లిదండ్రుల ఆశీర్వాదం వల్లే సాధ్యమైంది.నెట్ క్వాలిఫై అయ్యాను. మూడు పుస్తకాలు రచించాను.18 పరిశోధనా వ్యాసాలు ప్రచురితమయ్యాయి. భవిష్యత్తులో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవ చేయాలని నా కోరిక అని వినయ్ తెలిపారు. వ్యవసాయ పనులు చేసుకునే తండ్రి మొగిలి,తల్లి రేణుకలే తన విజయానికి ప్రేరణ అని వినయ్ భావోద్వేగంతో చెప్పారు.మా తల్లిదండ్రులు కష్టపడి చదివించారు. వ్యవసాయ పనులు చేసుకుంటూ కూడా మా చదువులో ఎప్పుడూ వెనుకడుగు వేయలేదు.వారి కష్టం వృథా కాకూడదనే పట్టుదలతో చదివాను అన్నారు.

తండ్రి మొగిలి మాట్లాడుతూ మేము పొలంలో పని చేశాం. మా కొడుకు చదివి మంచి స్థాయికి చేరాలని




కోరుకున్నాం. ఉద్యోగం వదిలి ఇంకా చదువుకుంటానన్నప్పుడు కూడా మేము అండగా నిలిచాం. ఇప్పుడు అతను పీహెచ్‌డీ పూర్తి చేయడం మా కుటుంబానికి గర్వకారణం అని ఆనందం వ్యక్తం చేశారు. తల్లి రేణుక మాట్లాడుతూ.. పల్లెటూరి పిల్లలు కూడా పెద్ద లక్ష్యాలు పెట్టుకుని సాధించగలరని మా కొడుకు చూపించాడు. అతడు ఇంకా ఉన్నత స్థాయికి చేరాలని కోరుకుంటున్నాం అని అన్నారు.

**వ్యవసాయ రంగంలో సేవే లక్ష్యం**

వినయ్‌తో పాటు వ్యవసాయ విద్యలో రాణించిన విద్యార్థులు కూడా తమ ఆశయాలను పంచుకున్నారు.అధిక జింక్, ఐరన్ కలిగిన వరి రకాలను అభివృద్ధి చేయాలని అకాల వర్షాలను తట్టుకునే వంగడాలను రైతులకు అందించాలని మామిడి అక్షయ్ తెలిపారు. రైతులకు మరింత సేవ చేయాలని నిహారిక పేర్కొన్నారు.బంగారు పతకాలు సాధించిన ఈ విద్యార్థులు వ్యవసాయ రంగంలో పరిశోధనల ద్వారా రైతులకు తోడ్పడాలని సంకల్పం వ్యక్తం చేశారు.

గ్రామానికి గర్వకారణం

కొప్పూరు గ్రామానికి చెందిన యువకుడు పాలిటెక్నిక్ స్థాయి నుంచి డాక్టరేట్ వరకు ఎదగడం స్థానిక యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది.ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలి ఉన్నత విద్య కోసం కృషి చేయడం వినయ్ పట్టుదలకి నిదర్శనం.గ్రామీణ యువతలో ఉన్న ప్రతిభకు ఇది నిదర్శనమని స్థానికులు అభినందిస్తున్నారు.

# ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా తప్పనిసరి

**జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి..**

**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 (జనంసాక్షి):** జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీ బుధవారం జరగనున్న ఎన్నికల నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో ఓటర్ స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటిని చూపించి ఓటు హక్కును వినియోగించు కోవచ్చని కలెక్టర్ తెలిపారు.

**అనుమతించిన 18 రకాల గుర్తింపు కార్డులివే**

ఓటర్ గుర్తింపు కార్డు. ఆధార్ కార్డు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటోతో కూడిన పోస్టాఫీస్ / బ్యాంక్ పాస్‌బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఫోటోతో కూడిన ఎస్సీ / ఎస్టీ / బీసీ కుల ధృవీకరణ పత్రాలు, భారతీయ పాస్‌పోర్టు, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్ / రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎంపీ / ఎమ్మెల్యే / ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డు, దివ్యాంగుల గుర్తింపు కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, రేషన్ కార్డు, ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్, స్వాతంత్ర్య సమరయోధుల ఐడీ కార్డు, ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్‌పీఆర్ స్మార్ట్ కార్డు, ఓటర్ స్లిప్ తో పాటు పై గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు.

## పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# పచ్చని పల్లెల్లో గుడుంబా చిచ్చు!

చేస్తున్న సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వెనుక ఆంతర్యం ఏమిటి అని ప్రజలు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. మండలంలో ఏజెన్సీ గ్రామాలు ఐన కమలాపురం, కోమటిపల్లి, బుచ్చంపేట, నీలాద్రిపేట, మంగపేట, తిమ్మంపేట, చెరుపల్లి, పొదుమూరు, బోరు నర్సాపురం, మల్లూరు, రామచంద్రునిపేట వంటి తదితర గ్రామాల్లో గుడుంబా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. బెల్లం పట్టికను అక్రమంగా రావణా చేస్తూ కొందరు చీకటి వ్యాపారులు చేస్తూ నేరుగా రాత్రి వేళల్లో ఇండ్లకు తీసుకొచ్చి అమ్మకాలు జోరుగా చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా వ్యాపారస్తులే నేరుగా రాత్రి వేళలో ఇండ్లకు చేర్చడంతో గుడుంబా తయారీదారులు యదేచ్ఛగా పగలు రాత్రి అని తేడా లేకుండా నిత్యం గుడిసెలు సమీప అడవులలో వాగులు, ఒర్రెలు, నీటి స్థావరాలలో బట్టీలు పెట్టి కాపుసారను తయారుచేసి విక్రయాలు సాగిస్తున్నారు. ఇదే అదునుగా కొందరు మధ్య వ్యాపారస్తులు దందాను కొనసాగిస్తూ పెద్ద మొత్తంలో లాభాలు గడిస్తున్నారు. ఇలా నిషేధిత గుడుంబా పచ్చని పల్లెల్లో తీష్ట వేయడంతో ముఖ్యంగా యువత వివిధ రోగాలకు గురి అవుతూ ముక్కు పచ్చలారని జీవితాన్ని సర్వనాశనం చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పచ్చని పల్లెలను పట్టిపీడిస్తున్న గుడుంబా భూతాన్ని తరిమి కొట్టే విధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

- **పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు సెలవు..**
- **ఓటర్లు స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి..**
- **జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..**



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 (జనంసాక్షి):** వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, నర్సంపేట లలో బుధవారం జిల్లాలో రేపు నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 42 వార్డులు ఉండగా, 51,224 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో 12 వార్డులు 10, వేల526 మంది ఓటర్లు, నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 30 వార్డులు 40, వేల698 మంది ఓటర్లు, ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. పోలింగ్ నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 30 పోలింగ్ లొకేషన్లలో 80 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు అందులో 60 నర్సంపేట, 20 వర్ధన్నపేట పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. వీటిలో 22 సున్నితమైన, 27 సమస్యాత్మక 06 హైపర్ సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లను గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టామని చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 17 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు తెలిపారు. అయితే, అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. వోటింగ్ శాతం పెంచడానికి నర్సంపేటలో 2, వర్ధన్నపేటలో 2 ప్రత్యేక పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఒకటి గ్రీన్ పోలింగ్ బూత్ కాగా, మరొకటి మున్సిపాలిటీ పరిధిలోని సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్, శానిటేషన్, ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ బూత్ అని అన్నారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియ పూర్తయ్యిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 96 మంది ప్రిసైడింగ్ అధికారులు, 286 మంది ఇతర పోలింగ్ అధికారులు (రిజర్వ్‌తో కలిపి) నియమించామని చెప్పారు.190 మంది పోలీసు అధికారులు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. 18 మంది రిటర్నింగ్ అధికారులు, 18 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియమించామని, కౌంటింగ్ సిబ్బందిని ముందుగానే గుర్తించి అవసరమైన శిక్షణ అందించినట్లు వెల్లడించారు. కౌంటింగ్ నిర్వహణ కోసం జిల్లాలో రెండు కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి నోటిఫై చేసినట్లు తెలిపారు. వర్ధన్నపేట మున్సిపాలిటికి వర్ధన్నపేట మునిసిపల్ కార్యాలయంలో, నర్సంపేట మున్సిపాలిటీకి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా ప్రాంగణాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు కూడా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. బ్యాలట్ బాక్సులు, బ్యాలట్ పేపర్లు సహా ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ పూర్తయ్యిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై పర్యవేక్షణ కోసం అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 7 జోనల్ అధికారులు, 4 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 6 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ (ఎస్ఎస్‌టీలు) ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని చెప్పారు. సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ నిబంధనలు అమలులో ఉన్నాయని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పోలింగ్ పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ డా. శబరీష్**




**మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 11,(జనం సాక్షి):** మహబూ బాబాద్ జిల్లాలోని ఐదు మున్సి పాలిటీలలో జరుగు తున్న ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా సాగేందుకు పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ తెలిపారు. ఎన్నికల విధుల కోసం సుమారు 750 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మహబూబాబాద్ డిగ్రీ కళాశాలలో ఎన్నికల విధులకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ రోజు మాత్రమే కాకుండా, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్‌లకు చేరేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది తమకు కేటాయించిన కేంద్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి వెళ్లరాదని, రూట్ మొబైల్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ప్రతి పోలీస్ అధికారి తన స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్న సంఘటన జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తదితర వస్తువులు తీసుకెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లలో సెల్ఫీలు తీసుకోవడంపై కఠిన నిషేధం అమల్లో ఉంటుందని తెలిపారు.